పెన్ పవర్
10 YEAR ANNIVERSARY 2014 - 2024
తెలంగాణ రౌండప్
మంగళవారం 4 మార్చి 2025 పేజీలు 8




కుత్బుల్లాపూర్ సర్కిల్-25 డిప్యూటీ కమిషనర్‌కి ఆకుల సతీష్ ఫిర్యాదు..

## జీహెచ్ఎంసి సౌజన్యంతో..!

# ఫాక్స్‌సాగర్ నాలాపై...అక్రమ నిర్మాణం పూర్తి

### 125 ఏళ్ళ చారిత్రక ఆనవాళ్ళ చెరిపివేతకు జీహెచ్ఎంసి,ఇరిగేషన్ కీలక పాత్ర..

- తెలంగాణ ఏర్పాటుతో అధికార యంత్రాంగానికి కలిసొచ్చిన సిరులు..
- అప్పుడు బీఆర్ఎస్.. ఇప్పుడు కాంగ్రెస్.. ప్రభుత్వాలు మారినా..!దోపిడీ యధాతథం..
- జీడిమెట్ల ఫాక్స్‌సాగర్ నాలా, చింతల్ శ్రీనివాస్ నగర్ కాలనీలో నాలా ఆక్రమణ..
- సర్కిల్-25 ప్రజావాణిలో ఆకుల సతీష్ ఆధ్వర్యంలో పలుమార్లు ఫిర్యాదు..

మాధవ్ పత్తి..
మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, మార్చి 3:

చెరువులు, కట్టుకాలువలు, నాలాల ఆక్రమణలపై చర్యలు చేపట్టాల్సిన రెవెన్యూ, ఇరిగేషన్, జీహెచ్ఎంసి కీలక శాఖలు..! ప్రజల ఆస్తులు అక్రమార్కులకి దోచిపెట్టడంలో దోపిడీ వ్యవస్థకు ప్రత్యామ్నాయంగా, ఏజెంట్‌లుగా విధులు నిర్వర్తిస్తున్నారని సర్వత్రా విమర్శలు వస్తున్నాయి.. చెరువులు నాలాల పరిరక్షణకై ఏర్పడిన "ఆపరేషన్ 'హైడ్రా' చర్యలు సైతం ఉనికిని చాటుకునే స్థితికి చేరుకుంది.. ఇరిగేషన్ అధికారుల చేతివాటం, జీహెచ్ఎంసి అధికారుల సౌజన్యంతో..! 1897-99 నాటి మూసీనదిని కలిపే చారిత్రాత్మక ఫాక్స్‌సాగర్ చెరువు నాలాపై అపార్ట్‌మెంట్ నిర్మాణాలు వెలుస్తుండగా..! ఈ వ్యవహారంలో లక్షలు చేతులు మారుతున్నట్లు సమాచారం.. బీఆర్ఎస్ నేతల అండతో నాడు ఎడమవైపుకు "తిరుమల హైట్స్" అపార్ట్‌మెంట్..! కుడివైపుకు తాజాగా కాంగ్రెస్ నేతల అండతో మార్వాడీ అపార్ట్‌మెంట్..! ఫాక్స్‌సాగర్ నాలాపై నిర్మిస్తున్నట్లు కళ్ళముందే కనిపిస్తున్నా..! లంచాలకు మరిగిన యంత్రాంగం, ప్రభుత్వ ఆస్తులు అప్పనంగా అమ్మేస్తున్నారు..? మున్సిపల్ చట్టాలతో పనిలేకుండా, ముడుపులకే ప్రాధాన్యత ఇస్తున్నారు..

-2లో




ఫాక్స్‌సాగర్ నాలాపై అక్రమ నిర్మాణం పూర్తిచేసి.. అద్దెకు సిద్ధం.. ప్రస్తుతం ఇలా..




ఫాక్స్‌సాగర్ నాలాపై అక్రమ నిర్మాణం ప్రారంభం ఇలా..

- కుత్బుల్లాపూర్ సర్కిల్-25 పరిధి సుచిత్ర రోడ్డులో ఫాక్స్‌సాగర్ నాలాపై నిర్మాణాలు..
- ఎడమవైపు "తిరుమల హైట్స్" అపార్ట్‌మెంట్ కుడివైపు మార్వాడీ అపార్ట్‌మెంట్..
- కళ్ళులేని కబోదిలా వ్యవహరిస్తున్న జీహెచ్ఎంసి, ఇరిగేషన్ అధికారులు..
- గత రెండేళ్ళుగా ఫాక్స్‌సాగర్ నాలా కబ్జాలపై "పెన్ పవర్" దినపత్రికలో వరుస కథనాలు..
- లంచాలకు అలవాటు పడి చారిత్రక ఆనవాళ్ళను సైతం అమ్ముకుంటున్న వైనం..
- గత ఆగష్టు 16న సీజ్ చేసిన టౌన్‌ప్లానింగ్ ఏసిపి సాయిబాబా, టిపిఎస్ ప్రభావతి..
- సీల్ వేసిన నిర్మాణంలో సీల్ తొలగించి యధావిధిగా పనులు పూర్తి..
- అద్దెకు ఇవ్వబడును అంటూ అక్రమార్కులు బోర్డు ఏర్పాటు..
- కుత్బుల్లాపూర్ జీహెచ్ఎంసి సర్కిల్-25 డిప్యూటీ కమిషనర్‌కి మరోసారి ఫిర్యాదు..
- ఆకుల సతీష్ ఆధ్వర్యంలోనే పలుమార్లు ప్రజావాణిలో ఫిర్యాదు..
- టౌన్‌ప్లానింగ్ అధికారులను ప్రశ్నించిన డిప్యూటీ కమిషనర్ ..
- అక్రమార్కులకు అనుకూలంగా పట్టణ ప్రణాళిక అధికారుల సమాధానం..

## మేడ్చల్ జిల్లా కలెక్టరేట్.. ప్రజావాణిలో 100 ఫిర్యాదులు..



- సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆదేశాలు..
- దరఖాస్తులు పునరావృతం కాకుండా చూడాలని అధికారులకు సూచన..
- ప్రజావాణిలో 100 దరఖాస్తులు స్వీకరించిన లా ఆఫీసర్, అడిషనల్ కలెక్టర్..
- అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకల పోస్టర్‌ను జేసి విడుదల చేశారు..

-3లో

## దుండిగల్ మున్సిపాలిటీలో.. ఎల్ఆర్ఎస్ హెల్ప్ డెస్క్..

### ప్రభుత్వ ఉత్తర్వులు, కలెక్టర్ ఆదేశాలతో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు: కమిషనర్..

- అధికారిక లేఅవుట్‌లు..! వాటిలో ప్లాట్‌ల క్రమబద్ధీకరణకై ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు..
- దరఖాస్తులు పరిశీలించి అర్హత కలిగిన దరఖాస్తు దారులకు 25 శాతం రాయితీ..
- ఎల్ఆర్ఎస్ దరఖాస్తు దారులకు ఫోన్‌లు చేయాలని కలెక్టర్ ఆదేశం:కమిషనర్..
- ఈనెల(మార్చి)31 వరకు ఎల్ఆర్ఎస్ రసుములో 25 శాతం రాయితీకి అవకాశం.





-4లో

# జీహెచ్ఎంసి సౌజన్యంతో..!


# ఫాక్స్‌సాగర్ నాలపై.. అక్రమ నిర్మాణం పూర్తి..





2024 ఆగష్టు 16న కుత్బుల్లాపూర్ సర్కిల్-25 టౌన్‌ప్లానింగ్ సీజ్.. ఫైల్‌ఫోటో..




ఫాక్స్‌సాగర్ నాలా శిలాపలకం 1897-99 నాటిది.. నేటికీ ఉన్నది..




ఫాక్స్‌సాగర్ నాలాపై నిర్మాణం గూగుల్ మ్యాప్‌లో స్పష్టంగా..




ఎడమవైపు తిరుమల హైట్స్.. కుడివైపు ప్రస్తుత అక్రమ నిర్మాణం.. గూగుల్ మ్యాప్‌లో..

## ప్రజావాణి ఫిర్యాదులు బుట్ట దాఖలు..

కుత్బుల్లాపూర్ పరిధి జీడిమెట్లలోని ఫాక్స్‌సాగర్ చెరువు నాలాపై అక్రమ నిర్మాణం, చింతల్ శ్రీనివాస్ నగర్ కాలనీలో నాలా ఆక్రమించుకొని అక్రమ నిర్మాణంపై క్రిమినల్ కేసులు నమోదు చేయకుండా నిర్మాణాలు పూర్తి కావడంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కుత్బుల్లాపూర్ సర్కిల్-25 డిప్యూటీ కమిషనర్‌కి ప్రజావాణిలో పలుమార్లు చేసిన ఫిర్యాదులను, జీహెచ్ఎంసి అధికారులు బుట్టదాఖలు చేశారు.. సోమవారం ఆకుల సతీష్ ఆధ్వర్యంలో మరోసారి ఫిర్యాదు చేసి తక్షణ చర్యలకు డిమాండ్ చేశారు.. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ సర్కిల్‌లో సర్వే నెంబర్ 229-233, ప్లాట్ నెంబర్ 1/p,22/p గణేష్ నగర్, జీడిమెట్ల ఫాక్స్‌సాగర్ నాలాపై జిహెచ్ఎంసి నుంచి సరైన ఎల్ఆర్ఎస్ అనుమతులు లేకుండా..! ఇరిగేషన్ ఎన్ఓసి లేకుండానే (3/C25/18066/2019) అనుమతులు పొందడంపై ఫిర్యాదులు..! సంబంధిత అక్రమ నిర్మాణాన్ని 16 ఆగస్టు 2024న అప్పటి అసిస్టెంట్ సిటీ ప్లానర్ సాయిబాబా, టౌన్‌ప్లానింగ్ సూపర్‌వైజర్ ఆధ్వర్యంలో ఈ అక్రమ నిర్మాణాన్ని సీజ్ చేసి, అనుమతులు (Lr.no:40333/GHMC/9170/2024) రద్దు చేసినప్పటికీ..! సీల్ తొలగించి దర్జాగా నిర్మాణం పూర్తి చేసుకోవడానికి టౌన్‌ప్లానింగ్ అధికారులు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించారని సతీష్ కమిషనర్‌తో ప్రస్తావించారు..

- మొదటి పేజి తరువాయి

కుత్బుల్లాపూర్ జీహెచ్ఎంసి సర్కిల్-25 పరిధి జీడిమెట్ల ఫాక్స్‌సాగర్ నాలాపై అపార్ట్‌మెంట్ నిర్మాణాల వ్యవహారంలో అధికారులే ప్రధాన సూత్రదారులుగా వ్యవహరిస్తున్నారని స్పష్టమవుతుంది.. "తిలాపాపం తలాపిడికెడు" అన్న చందంగా రెవెన్యూ, ఇరిగేషన్, జీహెచ్ఎంసి మూడు శాఖల నిర్వాహకంతో..! ప్రజలను ముంపుకు గురిచేస్తున్నారు.. ఎవరెన్ని ఫిర్యాదులు చేసినా బరితెగించి అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్నారు..

నాలాలపై అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న కుత్బుల్లాపూర్ జిహెచ్ఎంసి అధికారులపై ఆకుల సతీష్ పలుమార్లు, ప్రజావాణిలో చేసిన ఫిర్యాదులు బుట్ట దాఖలు అయ్యాయి.. అధికారుల ధనార్జనకు నాలాలు కనుమరుగు అవుతున్నాయి.. 2018 లో తిరుమల హైట్స్ అపార్ట్‌మెంట్ నిర్మాణానికి ఫాక్స్‌సాగర్ నాలాను మూడు శాఖలు సర్వే నిర్వహించి, 100 ఫీట్ల వెడల్పులో నాలా విస్తీర్ణం, నాలాకి ఇరువైపులా 30 ఫీట్ల బఫర్ జోన్ ఉన్నట్లు నిర్ధారించారు.. అయినప్పటికీ "తిరుమల హైట్స్" బిల్డర్‌లు నాలాపై 55 ఫీట్లు ఆక్రమించి అపార్ట్‌మెంట్ నిర్మించారని వార్తా కథనాలతో ఇరిగేషన్, జీహెచ్ఎంసి దృష్టికి తీసుకెళ్ళినా చర్యలు తీసుకోకుండా, అమ్ముడు పోయారు.. అందుకు నిదర్శనమే నేటి పెన్ పవర్ దినపత్రికలో అక్రమ నిర్మాణాలు చూడవచ్చు..

## అనుమతులు 2019.. నిర్మాణం 2024లో..

2019లో అనుమతులు తీసుకొని 2024లో పనులు ప్రారంభం బహు విడ్డూరంగా ఉందని, టౌన్‌ప్లానింగ్ అధికారులు మూడు కోర్టు ఉత్తర్వులు అంటూ, నాలపై అక్రమ నిర్మాణదారుడికి సహకరించి నిర్మాణం పూర్తయ్యే విధంగా చూడడంపై..! పలుమార్లు ఫిర్యాదు చేసినా కనీసం పోలీస్ కేసు కూడా నమోదు చేయకపోవడం చూస్తేనే అధికారుల చేతివాటం స్పష్టమవుతుందని ఆకుల సతీష్ ఆరోపించారు.. అక్రమ నిర్మాణాలు నాలాల కబ్జాలపై జిహెచ్ఎంసి అధికారులకి చిత్తశుద్ధి లేదని అర్ధమవుతుందని పేర్కొన్నారు.. ఎన్వోసీలు పొందకుండానే నిర్మాణం పూర్తి చేసుకోవడమే కాకుండా బిల్డింగ్‌ని కమర్షియల్ షాపులకి కిరాయికి ఇవ్వడానికి టూలేట్ బోర్డు పెట్టడం చూస్తేనే కుత్బుల్లాపూర్ జిహెచ్ఎంసి అధికారుల అవినీతి పనితనం అర్ధమవుతుందని ఆరోపించారు..

## జీహెచ్ఎంసి అధికారుల కరెప్షన్ కమామీషు..

జీడిమెట్లలో ఫాక్స్‌సాగర్ నాలాపై..! శ్రీనివాస్ నగర్ కాలనీ, చింతల్‌లో మరోచోట నాలాను ఆక్రమించుకొని ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణంపై పలుమార్లు చేసిన ఫిర్యాదులు పరిగణలోకి తీసుకోకుండా.. నామమాత్రంగా బిల్డింగ్ సీజ్ చేసి నోటీసులు జారీచేసి.. సీల్ తొలగించి నిర్మాణం పూర్తి చేస్తుంటే లంచాలకు మరిగి సైలెంట్ అయ్యారు.. కనీసం పోలీస్ కేసు కూడా నమోదు చేయలేదు.. ఈ విధంగా కుత్బుల్లాపూర్ సర్కిల్ జిహెచ్ఎంసి అధికారులు నాలాల ఆక్రమణ కూడా అనుమతులు ఇవ్వడం ఫిర్యాదులు రాగనే నామమాత్రంగా నోటీసులు ఇవ్వడం, సీజ్ చేయడం తర్వాత సీల్ తొలగించుకొని దర్జాగా పనులు చేసుకోవడం, అంతా అధికారుల కనుసన్నల్లోనే.. ఇప్పటికైనా నాలాల పై అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.. ఈ కార్యక్రమంలో మలేశ్వరి ,చందు, ఈశ్వర్ రెడ్డి, శ్యాం కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## సహకరించిన అధికారులపై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్..

ఫాక్స్‌సాగర్ నాలాపై అక్రమ కట్టడానికి ఇప్పటికైనా సహకరించిన, నీటిపారుదల టౌన్ ప్లానింగ్ అధికారులపై..!నాలా స్థలంలో అక్రమ కట్టడానికి అనుమతులు రద్దు చేసినా..! 2024 ఆగష్టు 16న సీజ్ చేసిన బిల్డింగ్‌ను, సీల్ తొలగించిన అక్రమ నిర్మాణ దారుడిపై తక్షణమే క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిప్యూటీ కమిషనర్ నరసింహని సతీష్ డిమాండ్ చేశారు.. ప్రజలను ముంపుకు గురిచేస్తున్న బాధ్యత లేని అధికారులను సస్పెండ్ చేయాలని ఆకుల సతీష్ కోరారు..




అక్రమ నిర్మాణం నిర్మాణ దశలోని ఫోటో..




చింతల్ శ్రీనివాస్ నగర్‌లో నాలాపై అక్రమ నిర్మాణాలు..




నాలాపై కట్టడాలు..

# మేడ్చల్ జిల్లా కలెక్టరేట్.. ప్రజావాణిలో 100 ఫిర్యాదులు..



మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి..





- సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆదేశాలు..
- దరఖాస్తులు పునరావృతం కాకుండా చూడాలని అధికారులకు సూచన..
- ప్రజావాణిలో 100 దరఖాస్తులు స్వీకరించిన లా ఆఫీసర్, అడిషనల్ కలెక్టర్..
- అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకల పోస్టర్‌ను జేసి విడుదల చేశారు..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, మార్చి 3:** ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులు పునరావృత్తం కాకుండా వెంటవెంటనే పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు.. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను లా ఆఫీసర్ చంద్రావతి, డిఆర్ఓ హరిప్రియలతో కలిసి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి స్వీకరించారు.. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (100) ఫిర్యాదులు అందాయన్నారు.. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ దరఖాస్తులు పెండింగ్‌లో ఉండటం వలన అభ్యర్థులు మళ్లీ మళ్లీ దరఖాస్తు చేసుకోవడం జరుగుతుందని, ఇట్టి విషయాన్ని జిల్లా అధికారులు గమనించి, దరఖాస్తులు పునరావృత్తం కాకుండా వెంట వెంటనే పరిష్కరించాలని జిల్లా అధికారులను అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆదేశించారు.. వివిధ శాఖల్లో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్‌లైన పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలించాలని, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు పోస్టర్‌ను జిల్లా అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ విడుదల చేశారు..



వినతులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్..

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి..

**ఎస్సై కూచిపూడి జగదీష్.**

**సైబర్ నేరాలపై 1930 కు కాల్ చేయాలని సూచన.**



**తిరుమలాయపాలెం,పెన్ పవర్ ,మార్చి 3...** సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాల పై ప్రజలు అప్రమత్తంగా ఉంటూనే, డయల్ - 100 పై అవగాహన కలిగి ఉండాలని, ఏదైనా సమస్య ఎదురైనప్పుడు పోలీసుల సాయం పొందాల్సి వస్తే, వెంటనే డయల్ - 100 కు కాల్ చేయాలని ఎస్సై కూచిపూడి జగదీష్ అన్నారు. ఖమ్మం జిల్లా తిరుమలయపాలెం మండలం స్థానిక పోలీస్ స్టేషన్లో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో సోమవారం సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బ్యాంకు అధికారులమని రుణమాఫీ వస్తుందని కరెంట్ బిల్లు కట్టాలని, కేవైసీ అప్డేట్ చేయాలని, విదేశాలలో మీ పిల్లలు ఉంటే వారి పేరు చెప్పి అక్కడ నేరం చేశారని చెప్పి మోసం కాల్ చేస్తారు. మీకు తెలియని లింకులు పంపిస్తే ఓపెన్ చేయవద్దు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.మానవ తప్పిదం వల్లే సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయి.

ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ కిషన్, సౌజన్య,రాజు,కాకరవాయి గ్రామానికి చెందిన గుండాల యల్లయ్య,గుండాల గంగయ్య,సురిగి రాములు, బానోతు రవి తదితరులు పాల్గొన్నారు.

# వైన్ షాపు వద్ద.. గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం..

**మృతదేహాన్ని గాంధీ మెడికల్ హాస్పిటల్‌కు తరలించిన బాచుపల్లి పోలీసులు..**

- ప్రాథమిక విచారణలో,మృతుడి ఒంటిపై ఎరుపు రంగు షర్టు, నలుపు రంగు ప్యాంటు..
- తెలుపు రంగు మీసాలు గడ్డం, ఎడమ చేతి ముందు భాగంలో నల్లటి మచ్చ..



గుర్తు తెలియని మృతదేహం..

**దుండిగల్, పెన్ పవర్, మార్చి 3:** బాచుపల్లి చివాస్ వైన్ షాప్ వద్ద గుర్తు తెలియని పురుషుడి మృతదేహం లభించినట్లు బాచుపల్లి పోలీసులు తెలిపారు..

సోమవారం సాయినగర్ కాలనీ వైపు వెళ్తున్న సమయంలో,పాదచారులు బాచుపల్లి వద్ద ఉన్న చివాస్ వైన్ షాప్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం ఉన్నట్లు గుర్తించి..! సమాచారం అందుకున్న బాచుపల్లి పోలీసులు మృతదేహాన్ని సికింద్రాబాద్‌లోని గాంధీ మెడికల్ హాస్పిటల్‌కు తరలించి, బాచుపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.. పోలీసుల ప్రాథమిక విచారణలో, మృతుడు ఎరుపు రంగు షర్టు, నలుపు రంగు ప్యాంటు (ట్రౌజర్) ధరించి ఉన్నట్లు, తెలుపు రంగు మీసాలు, తెలుపు రంగు జుట్టు కలిగి ఉన్నట్లు గుర్తించారు. అతను హిందూ వర్గానికి చెందినవాడిగా పోలీసులు భావిస్తున్నారు.. మృతదేహంపై గుర్తింపు గుర్తులుగా ఎడమ చేతి ముందుభాగంలో నల్లటి మచ్చ ఉన్నట్లు గుర్తించారు. మృతదేహాన్ని గుర్తినట్లయితే బాచుపల్లి ఎస్‌హెచ్ఓ కు ఈ ఫోన్ నెంబర్‌లకు 9491060942, 8712568270 సమాచారం ఇవ్వాల్సిందిగా బాచుపల్లి పోలీసులు తెలిపారు..

# దుండిగల్ మున్సిపాలిటీలో.. ఎల్ఆర్ఎస్ హెల్ప్ డెస్క్..








**ప్రభుత్వ ఉత్తర్వులు, కలెక్టర్ ఆదేశాలతో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు: కమిషనర్..**

- అధికారిక లేఅవుట్‌లు..! వాటిలో ప్లాట్‌ల క్రమబద్ధీకరణకై ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు..
- దరఖాస్తులు పరిశీలించి అర్హత కలిగిన దరఖాస్తు దారులకు 25 శాతం రాయితీ..
- ఎల్ఆర్ఎస్ దరఖాస్తు దారులకు ఫోన్‌లు చేయాలని కలెక్టర్ ఆదేశం:కమిషనర్..
- ఈనెల(మార్చి)31 వరకు ఎల్ఆర్ఎస్ రసుములో 25 శాతం రాయితీకి అవకాశం

**దుండిగల్, పెన్ పవర్, మార్చి 3:** తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు.. ఈనెల 1న 2020 ఎల్ఆర్ ఎస్ దరఖాస్తులపై మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు, మున్సిపల్ కమిషనర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు.. ఎల్ఆర్ఎస్ దరఖాస్తు దారులకు శుభవార్తను తెలియజేశారు.. ఈ నేపథ్యంలో దుండిగల్ మున్సిపాలిటీలో దరఖాసదతు దారుల కోసం "హెల్ప్ డెస్క్" ఏర్పాటు చేసినట్లు కమిషనర్ తెలిపారు.. ఆథరైజ్డ్ లేఅవుట్ లలోని ప్లాట్ల క్రమబద్ధీకరణలో భాగంగా..! 2020లో స్వీకరించిన దరఖాస్తు దారులకు రాష్ట్ర ప్రభుత్వం బంపర్ ఆఫర్ ప్రకటించింది.. ఈనెల మార్చి 31 వరకు జీవో నెంబర్ 28 ప్రకారం ఎల్ఆర్ఎస్ రుసుములో ప్రభుత్వం, 25 శాతం రాయితీ కల్పిస్తుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని దుండిగల్ మున్సిపల్ కమిషనర్ ఎన్.వెంకటేశ్వర నాయక్ సూచించారు.. దరఖాస్తుదారుల సందేహాలు నివృత్తి కోసం మున్సిపల్ కార్యాలయంలో

హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామన్నారు. ప్రతిరోజు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు.. అనంతరం మున్సిపల్ సిబ్బందితో సమావేశం నిర్వహించి ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని కమిషనర్ సూచించారు.. ఈ కార్యక్రమంలో టౌన్‌ప్లానింగ్ అధికారిని సంజన, మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ సిబ్బంది తిరుపతి రావు, వేణుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలో భారీగా చెల్లని ఓట్లు.. కౌంటింగ్ కేంద్రం వద్ద అభ్యర్థుల ఆందోళన



**హైదరాబాద్ పెన్ పవర్:** కరీంనగర్– మెదక్– నిజామాబాద్– ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కౌంటింగ్ కేంద్రం వద్ద ఉద్రిక్తత నెలకొంది. చెల్లని ఓట్లు ఎక్కువగా నమోదు కావడంతో అభ్యర్థులు ఆందోళనకు దిగారు. కరీంనగర్‌లోని ఇండోర్ స్టేడియంలో జరుగుతోన్న ఎమ్మెల్సీ కౌంటింగ్ సెంటర్ వద్ద ఆందోళనకు దిగిన ఇండిపెండెంట్ అభ్యర్థులు.. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలో చెల్లని ఓట్లు ఎక్కువగా రావడం వెనుక అధికారుల అలసత్వమే కారణమని ఆరోపించారు. అధికారులు ఓటు అవేర్నెస్ సరిగా చేయకపోవడం వల్లే ఓటర్లు వేసిన ఓట్లు చెల్లకుండా పోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా.. గ్రాడ్యుయేట్ ఓట్ల లెక్కింపులో అధికారులు చెల్లని ఓట్లు.. చెల్లిన ఓట్ల విభజన ప్రక్రియ చేపట్టారు. ఈ క్రమంలో చెల్లని ఓట్లు అధికారులకు తలనొప్పిగా మారాయి. చెల్లని ఓటు నిర్ధారించే క్రమంలో పలుమార్లు అధికారులకు–, ఏజెంట్ల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. చెల్లని ఓట్ల ఇష్యూతో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కౌంటింగ్ ఆలస్యమవుతున్నట్టు సమాచారం.

పట్టభద్రులకు అవగాహన లోపంతో అత్యధికంగా చెల్లని ఓట్లు నమోదు అయ్యాయి.

కొందరు బ్యాలెట్ పేపర్లపై రైట్ గుర్తు పెట్టగా.. మరికొందరు బ్యాలెట్ పేపర్ తిరగేసి అంకెలు వేశారు. ఇలా గ్రాడ్యుయేట్ల అవగాహనా రాహిత్యంతో ఓట్లు మురిగిపోయాయి. చెల్లని ఓట్లలో బ్యాలెట్ పై 1, 2 అని రాసిన ఓట్లను పరిగణలోకి తీసుకోవాలని కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి రవీందర్ సింగ్ ఎన్నికల అధికారులకు విన్నవించారు.

## నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ అప్డేట్: రెండో ప్రాధాన్య ఓట్లలోనూ దూసుకుపోతున్న శ్రీపాల్ రెడ్డి





**హైదరాబాద్ పెన్ పవర్:** నల్లగొండ, ఖమ్మం, వరంగల్ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నిక కౌంటింగ్ ప్రక్రియ ఆసక్తికరంగా కొనసాగుతోంది. మొదటి ప్రాధాన్య ఓట్ల లెక్కింపు ముగియడంతో అధికారులు రెండో ప్రాధాన్యత ఓట్లు లెక్కిస్తున్నారు. రెండో ప్రాధాన్యత ఓట్లలో అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డి లీడ్‌లో అధిక్యంలో కొనసాగుతున్నారు. ఒక్కో రౌండ్లో అభ్యర్థులను ఎలిమినేట్ చేస్తూ ఓట్లను లెక్కిస్తున్నారు. 10వ రౌండ్లో 9వ అభ్యర్థి ఎలిమినేట్ చేశారు. రెండో ప్రాధాన్యత ఓట్లు మొత్తం 23,641 కాగా.. 24,135 ఓట్లు పోలయ్యాయి.

ఇందులో 494 చెల్లని ఓట్లు. శ్రీపాల్‌రెడ్డికి 6,054 ఓట్లు, యూటీఎఫ్ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డికి 4,842 ఓట్లు, టీపీఆర్టీయూ అభ్యర్థి హర్షవర్ధన్ రెడ్డికి 4,451 ఓట్లు, ఇండిపెండెంట్ అభ్యర్థి పూల రవీందర్‌కి 3,140 ఓట్లు, బీజేపీ అభ్యర్థి సరోత్తంరెడ్డికి 2,304 ఓట్లు పడ్డాయి. తొలి ప్రాధాన్యత ఓట్లలో 50 శాతం కంటే ఎక్కువ ఓట్లు వచ్చిన అభ్యర్థి విజేతగా నిలుస్తారు. ఒకవేళ తొలి ప్రాధాన్యత ఓట్లలో విజేతలు తేలకపోతే రెండో ప్రాధాన్యత ఓట్లు లెక్కిస్తారు. మొదటి ప్రాధాన్యత ఓట్లలో గెలుపు కోటా ఓట్లు 11,822. అయితే.. ఏ అభ్యర్థికి అన్ని ఓట్లు రాకపోవడంతో రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపును కొనసాగిస్తున్నారు.

# హైదరాబాదీలకు గుడ్ న్యూస్.. ప్రతి మెట్రో స్టేషన్ దగ్గర స్కై వాక్స్

**హైదరాబాద్ పెన్ పవర్:**హైదరాబాద్ లో ట్రాఫిక్ ను తగ్గించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టింది తెలంగాణ ప్రభుత్వం. దీనిలో భాగంగా మెట్రో స్టేషన్ల నుంచి సమీపంలో ఉండే వాణిజ్య, నివాస భవనాల సముదాయాలకు పైవంతెనల (స్కైవాక్స్) నిర్మాణాన్ని ప్రోత్సహిస్తోంది. ఈ క్రమంలో ఏవైనా ప్రైవేట్ సంస్థలు మెట్రో స్టేషన్ల నుంచి ఇటువంటి స్కైవాక్ లు నిర్మించాలనుకుంటే వాళ్లు ఎల్ అండ్ టీ మెట్రో రైల్ స్టేషన్ రిటైల్ అధికారి కె.వి. నాగేంద్ర ప్రసాద్ ఫోన్ నెంబర్ 9900093820 కు కాల్ చేయొచ్చని ఎల్ అండ్ టీ మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు 69 కిలోమీటర్ల మేర విస్తరించిన హైదరాబాద్ మెట్రో మొదటి దశకు చెందిన మొత్తం 57 స్టేషన్లలో ప్రతి స్టేషన్ రెండు వైపులా రోడ్డుకు ఒక వైపు నుంచి మరో వైపునకు చేరుకునే సౌకర్యం ఉందని, వీటిని మెట్రో ప్రయాణీకులే కాక, అన్-పెయిడ్ మార్గాలుగా ఏ పాదచారులైన వినియోగించుకోవచ్చని మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి వెల్లడించారు. వీటిని వినియోగించుకుని ప్రమాదాల బారిన పడకుండా రోడ్డును సురక్షితంగా దాటాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.ఇప్పటికే ఎల్ అండ్ టీ పంజాగుట్ట, హైటెక్ సిటీ, ఎర్రమంజిల్ మెట్రో స్టేషన్ల నుండి వారు అభివృద్ధి చేసే మాల్స్ కు పైవంతెనలు నిర్మించి మెట్రో ప్రయాణీకులు నేరుగా ఈ వాణిజ్య సముదాయాలకు చేరుకునే సౌలభ్యాన్ని కల్పించింది. అదే విధంగా జేబీఎస్, పెరేడ్ గ్రౌండ్ స్టేషన్ లను కలుపుతూ ప్రయాణీకులు రోడ్డు దాటే అవసరం లేకుండా స్కైవాక్ లు నిర్మించింది. రాయదుర్గ్ మెట్రో స్టేషన్ నుండి



రహేజా మైండ్ స్పేస్ కాంప్లెక్స్ లో 11 టవర్లలో నెలకొని ఉన్న అనేక అంతర్జాతీయ సంస్థలలో పనిచేస్తున్న వారు సులభంగా చేరుకునే విధంగా రహేజా వారు ఒక అధునాతనమైన స్కైవాక్ ని అనేక సౌకర్యాలతో నిర్మించింది

ఉప్పల్ మెట్రో స్టేషన్ ను ఉప్పల్ జంక్షన్ చుట్టూ ఉన్న అన్ని రస్తాలను కలిపే విధంగా హెచ్ఎండీఏ నిర్మించిన వలయాకారపు రోటరీ స్కైవాక్ మెట్రో ప్రయాణీకులకు, ఈ కూడలి రోడ్డు దాటే పాదచారులకు బాగా ఉపయోగపడుతోంది. వీటిని దృష్టిలో పెట్టుకుని మెట్రో స్టేషన్ల నుండి స్కైవాక్ నిర్మాణం పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నామని మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. దీనికి వివిధ రియల్ ఎస్టేట్ కంపెనీల నుండి ఇతర నివాస భవనాలు, వాణిజ్య సముదాయాల వాళ్ల నుంచి మంచి స్పందన వస్తోందని ఆయన వెల్లడించారు. ప్రస్తుతం డాక్టర్ అంబేద్కర్ బాలానగర్ మెట్రో స్టేషన్ నుండి దాని సమీపంలో నిర్మాణంలో ఉన్న ఫీనిక్స్/ల్యాండ్ మార్క్ మాల్ కు ఆ సంస్థ వారే స్కైవాక్ నిర్మిస్తున్నారు. అలాగే ఎల్ బీ నగర్ స్టేషన్ నుండి దాని సమీపంలో నిర్మాణంలో ఉన్న వాసవీ ఆనందనిలయం నివాస భవనాల సముదాయానికి వాసవీ గ్రూప్ వారు స్కైవాక్ నిర్మిస్తున్నారు. వాసవీ ఆనంద నిలయం కాంప్లెక్స్ మొత్తం 25 ఎకరాలలో ఒక్కొక్క టవర్ లోను 33 అంతస్తులతో మొత్తం 12 టవర్స్ నిర్మించబడుతున్నాయి. వాటిలో పెద్ద సంఖ్యలో నివసించబోతున్న అనేక కుటుంబాలకు ఈ స్కైవాక్ చక్కటి సౌకర్యం కల్పిస్తుంది. అదే విధంగా మరికొన్ని సంస్థలు నాగోల్, స్టేడియం, దుర్గం చెరువు, కూకట్ పల్లి వంటి అనేక మెట్రో స్టేషన్ల నుంచి ఈ తరహా స్కైవాక్ లు నిర్మించడానికి తమతో చర్చలు జరుపుతున్నారని ఎల్ అండ్ టీ మెట్రో ఎండీ,సీఈవో కేవీబీ రెడ్డి అన్నారు.

# రోహిత్ శర్మ ఇండియా టీమ్‌లో ఉండకూడదు.. తీసేయండి

**హైదరాబాద్ పెన్ పవర్:**టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మపై కాంగ్రెస్ జాతీయ అధికార ప్రతినిధి మహ్మమద్ షామా చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా దుమారం రేపుతున్నాయి. రోహిత్ శర్మ లావుగా ఉన్నాడంటూ ఆమె చేసిన కామెంట్స్ పై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. మహ్మమద్ షామా కామెంట్స్ పై బీజేపీ విమర్శల వర్షం కురిపించింది. ఈ తరుణంలో కెప్టెన్ రోహిత్ శర్మపై టీఎంసీ సీనియర్ నేత, ఎంపీ సౌగత సౌగత రాయ్ షాకింగ్ కామెంట్స్ చేశారు. రోహిత్ శర్మపై కాంగ్రెస్ నాయకురాలు షామా చేసిన వ్యాఖ్యలను సమర్థించిన సౌగత రాయ్.. ఆమె చేసిన కామెంట్స్ తప్పేమి కాదన్నారు. అధిక బరువుతో బాధపడుతోన్న రోహిత్ ఫిట్ గా లేదని.. అతడు జట్టులో ఉండకూడదని వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. "దీనికి రాజకీయాలతో సంబంధం లేదు. మాట్లాడేది క్రికెట్ గురించి. రెండేళ్లకు ఒకసారి సెంచరీ సాధించడం, ఇతర మ్యాచ్‌లలో త్వరగా అవుట్ కావడం వల్ల జట్టులో రోహిత్ శర్మ స్థానం దక్కదు. అతను జట్టులో కెప్టెన్ గా ఉండకూడదు. రోహిత్ శర్మపై కాంగ్రెస్ నాయకురాలు షామా చేసిన వ్యాఖ్యలు సరైనవే. నిజంగానే రోహిత్ శర్మ అధిక బరువుతో ఉన్నాడు. కానీ ప్రజలు పట్టించుకోనట్లున్నారు" అని రాయ్ హాట్ కామెంట్స్ చేశారు. మనం ఫిట్‌గా, సమర్థుడైన కెప్టెన్ గురించి మాట్లాడుకుంటే.. అలాంటి వాళ్లు జట్టులో చాలా మంది ఉన్నారని.. ఇటీవల అద్భుతంగా రాణిస్తున్న బౌలర్ జస్ప్రీత్ బుమ్రా, బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ కు కెప్టెన్ అయ్యే అర్హత ఉందన్నారు ఎంపీ సౌగత రాయ్. కెప్టెన్ రోహిత్ శర్మపై మహ్మమద్ షామా చేసిన వ్యాఖ్యలపై తీవ్ర విమర్శలు రావడంతో కాంగ్రెస్ అధిష్టానం నష్ట నివారణ చర్యలకు దిగింది. ఈ మేరకు హిట్ మ్యాన్ గురించి పెట్టిన పోస్ట్ వెంటనే డిలీట్ చేయాలని షామాను ఆదేశించింది. పార్టీ హైకమాండ్ ఆదేశాల మేరకు షామా ఆ ట్వీట్ తొలగించారు. మరీ సౌగత రాయ్ వ్యాఖ్యలపై టీఎంసీ ఇంతవరకు స్పందించలేదు. దీంతో టీఎంసీ ఏ విధంగా రియాక్ట్ అవుతుందనే దానిపై ఉత్కంఠ నెలకొంది.

**అసలు షామా మహ్మమద్ ఏమన్నారు..?**

ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా న్యూజిలాండ్ తో జరిగిన మ్యాచులో కెప్టెన్ రోహిత్ శర్మ 17 బంతుల్లో 15 పరుగులు చేసి ఔటయ్యాడు. రోహిత్ శర్మ విఫలం కావడంతో కాంగ్రెస్ జాతీయ అధికార ప్రతినిధి షామా మొహ్మమద్ భారత కెప్టెన్ పై వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ అధిక బరువు ఉన్నారు.. అతడు బరువు తగ్గాల్సి ఉందని బాడీ షేమింగ్ కామెంట్స్ చేశారు షామా.

అంతేకాకుండా.. భారతదేశం ఇప్పటివరకు కలిగి ఉన్న అత్యంత ఆకట్టుకోలేని కెప్టెన్ కూడా రోహిత్ శర్మనేనని షామా ట్వీట్ చేశారు. ఈ క్రమంలోనే రోహిత్ పై షామా చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. ఆమె వ్యాఖ్యలపై అటు రోహిత్ ఫ్యాన్స్ తో పాటు బీజేపీ నేతలు విరుచుకుపడ్డారు. రోహిత్ సారథ్యంలో భారత ఐసీసీ టీ20 వరల్డ్ కప్ సాధించిందని ఆమెకు కౌంటర్ ఇస్తున్నారు హిట్ మ్యాన్ ఫ్యాన్స్.

## మొన్న దాడి..ఇప్పుడు జైలు..డ్రగ్స్ తీసుకుంటున్నాడని ఐఐటీ బాబా అరెస్ట్



**హైదరాబాద్ పెన్ పవర్:**మహాకుంభమేళా సెలబ్రిటీ..ఐఐటీబాబా అలియాస్ అభయ్ సింగ్‌ను రాజస్థాన్ పోలీసులు అరెస్ట్ చేశారు. అభయ్ సింగ్ గంజాయి వంటి డ్రగ్స్ సేవిస్తున్నాడని ఆరోపణ లతో నార్కోటిక్ డ్రగ్స్, సైకోథెరపిక్ సబ్ స్టాన్సెస్ యాక్టు కింద పలు కేసులు నమోదు చేశారు. రిద్దిసిద్ది పార్క్ సమీపంలోని క్లాసిక్ హోటల్ లో ఐఐటీ బాబాను షిప్రా పాత్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గతవారం నోయిడాలోని ఓ ప్రైవేట్ ఛానెల్ లో ఇంటర్వ్యూ ఇస్తుండగా ఐఐటీ బాబాపై దాడి జరిగిందని పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాడికి సంబంధించిన వీడి యోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో వైరల్ అయ్యాయి. అభయ్ సింగ్ (ఐఐటీ బాబా)ను టీవీ ఛానెల్ డిబెట్ లో ఉండగా కొంతమంది ముసుగు ధరించిన వ్యక్తులు వచ్చి అతనిపై దాడి చేశారు. బూతులు తిడుతూ, కొట్టారు. ఈ ఘటన తరువాత అభయ్ సింగ్ పోలీసు స్టేషన్ వెలుపల సిట్ నిరసనను వ్యక్తం చేశాడు. మహాకుంభమేళా 2025లో ఐఐటీబాబా ఫేమ్ అయ్యారు. తన ఆధ్యాత్మిక ప్రయాణాన్ని, అనుభవాలను , చిన్ననాటి గాయాలను తనను ఎలా ఆధ్యాత్మిక మార్గంలో నడిపించాయో వివరించడం ద్వారా సోషల్ మీడియా సెలబ్రిటీ అయ్యారు. ఇంతలోనే వివాదాలతో ఐఐటీ బాబాను షిప్రా పాత్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## వరస నష్టాల్లో స్టాక్ మార్కెట్.. అయితే లాభపడ్డ స్టాక్స్ ఇవే..

**హైదరాబాద్ పెన్ పవర్:** దేశీయ స్టాక్ మార్కెట్ లో సూచీలు వరస నష్టాలను చవిచూస్తున్నాయి. శుక్రవారం భారీ నష్టాలతో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీలు సోమవారం ప్రారంభంలో కొంత లాభప డినట్లు కనిపించినా రోజంతా తగ్గుతూ, పెరుగుతూ. చివరికి నష్టాల్లో ముగిశాయి. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, రిలయన్స్ స్టాక్స్ భారీగా నష్టపోయాయి. బ్యాంకింగ్, ఆయిల్, గ్యాస్ షేర్లు అమ్మకాలు జరిగాయి. అయితే ఐటీ కంపెనీల షేర్లు మాత్రం లాభపడ్డాయి. మార్కెట్ సెంటిమెంట్ బలహీనంగా ఉన్నప్పటికీ ఏడు రోజుల వరస నష్టాలకు తెరదించేశాయి. సోమవారం (మార్చి3) స్టాక్ మార్కెట్లో టెక్ మహీంద్రా, విప్రో,ఇన్ఫోసిస్ వంటి ఐటీ కంపెనీల షేర్లు 3 శాతం వరకు లాభపడ్డాయి.నిఫ్టీ ఐటీ ఇండెక్స్ 1.6 శాతం పెరిగి ఈరోజు ట్రేడింగ్‌లో అత్యధిక లాభాలు పొందినది. నిఫ్టీ ఐటీ ఇండెక్స్‌లోని పది కంపెనీలలో తొమ్మిది కంపెనీలు లాభపడ్డాయి. పెర్సిస్టెంట్ సిస్టమ్స్ మాత్రమే1 శాతానికి పైగా క్షీణించింది. ఇన్వెస్టర్లు టెక్నాలజీ స్టాక్‌లను బాగా కొనుగోలు చేశారు. అయితే ఈ లాభాలను ట్రెండ్ రివర్సల్‌కు సంకేతంగా కాకుండా ఓవర్‌సోల్డ్ నుంచి టెక్నాలజీ పుంజుకున్నట్లు విశ్లేషకులు చెబుతున్నారు. వ్యక్తిగత స్టాక్‌లలో టెక్ మహీంద్రా 2.93 శాతం పెరిగింది. వరుసగా ఏడు సెషన్ల క్షీణత తర్వాత తిరిగి పుంజుకుని %చీూఙ%లో ఇంట్రాడే గరిష్ట స్థాయి స్టాక్ ధర రూ.1,531.5కి చేరుకుంది. విప్రో 3.13 శాతం పెరిగి రూ.286.35కి చేరుకోగా, ఇన్ఫోసిస్ 2.42 శాతం పెరిగి రూ.1,728.60కి చేరుకుంది.ఐటీ ఇండెక్స్ హెవీవెయిట్ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (%ఙజూ%) కూడా 1 శాతానికి పైగా పెరిగి రూ.3,523.25కి చేరుకుంది.

## శిరీష మృతి కేసులో బిగ్ ట్విస్ట్.. పోస్టుమార్టం రిపోర్ట్‌లో కీలక విషయాలు



**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్‌లోని చాదర్‌ఘాట్ లో అనుమానస్పదంగా మృతిచెందిన శిరీష కేసులో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. శిరీషది సహజ మరణం కాదని పోస్టుమారం నివేదిక ద్వారా తేలింది. శిరీషను ఊపిరాడకుండా చేసి చంపారని డాక్టర్లు పోలీసులకు తెలిపారు. దీంతో అనుమానాస్పద మృతి కేసును మర్డర్ కేసుగా మార్చారు చాదర్ ఘాట్ పోలీసులు. ఉస్మానియా దగ్గర శిరీష భర్త వినయ్ కుమార్,అతని అక్క, చెల్లిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. శిరీష మృతదేహాన్ని ఆమె బంధువులకు అప్పగించారు పోలీసులు. శిరీషను ఎందుక చంపాడనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. హైదరాబాద్ న్యూ మలక్ పేట జమున టవర్స్ లో నివసిస్తున్న శిరీష మార్చి 2న అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన విషయం తెలిసిందే. శిరీష స్వగ్రామం శ్రీశైలం సమీపంలోని దోమలపేట. గుండెపోటు అని శిరీష తల్లిదండ్రులకు కాల్ చేసి ఆమె భర్త వినయ్ సమాచారం ఇచ్చాడు. శిరీష కుటుంబ సభ్యులు ఆసుపత్రికి చేరకముందే ఆమె మృతదేహాన్ని సొంత గ్రామం శ్రీశైలం సమీపంలోని దోమల పెంటకు అంబులెన్సులో తరలిస్తుండగా పోలీసులు సీసీ ఫుటేజ్ ద్వారా గుర్తించి మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. మృతదేహంపై గాయాలు ఉండటంతో కొట్టి చంపి.. గుండెపోటుగా చెబుతున్నారని.. శిరీష భర్త గుండెపోటు కథ అల్లాడని చాదర్ ఘాట్ పోలీసులకు శిరీష కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. దీంతో డెడ్ బాడీని పోస్టుమార్టం చేయగా శిరీషను ఊపిరాడకుండా చేసి చంపారని తేలింది.

## మాకు ఎమ్మెల్సీ సీటివ్వండి.. పీసీసీ చీఫ్ కు సీపీఐ రిక్వెస్ట్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఎమ్మెల్యే కోట ఎమ్మెల్సీ ఎన్నిక ల్లో తమకు ఒక సీటు ఇవ్వాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు కోరారు. ఈ మేరకు సీపీఐ రాష్ట్ర నేతల బృందం ఇవాళ హైదరాబాద్లోని గాంధీభ వన్ టీపీసీసీ చీఫ్ మహేశ్కుమార్ గౌడ్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన కూనంనేని .. ఎన్నికల పొత్తులో భాగంగా ఒక ఎమ్మెల్యే, రెండు ఎమ్మెల్సీ స్థానాలు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. గతంలో రెండు గవర్నర్ కోటా ఎమ్మెల్సీ స్థానంలో ఇవ్వలేకపోయారు. సీఎం రేవంత్ రెడ్డి కూడా ఐదు నామినేటెడ్ స్థానాలు నియామక సమయంలో ఇస్తామన్నారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానం ఒకటి ఇవ్వా లని కోరుతున్నాం. తర్వాత మరొక ఎమ్మెల్సీ అడుగుతం. త్వరలో సీఎం రేవంత్ రెడ్డిని కూడా ఎమ్మెల్సీ హామీ కోసం కలుస్తాం' అని తెలిపారు.

# రష్మికకు తప్పకుండా బుద్ధి చెప్తాం: కర్ణాటక కాంగ్రెస్ నేతలు



**హైదరాబాద్ పెన్ పవర్:** నటి రష్మిక మందన్నకు బుద్ధి చెబుతామని కర్ణాటక కాంగ్రెస్ నేతలు అంటున్నారు. ఆహ్వానించినప్పటికీ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌కు ఆమె రాకపోవడమే ఇందుకు కారణం. వివిధ భాషల్లో నటిస్తున్న రష్మిక కన్నడను నిర్లక్ష్యం చేస్తున్నారని తాజాగా మండి ఎమ్మెల్యే రవికుమార్ గౌడ ఆగ్రహం వ్యక్తం చేశారు. రష్మిక తాను హైదరాబాదీనని చెప్పుకోవడమేంటని మండిపడ్డారు. డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ చెప్పినట్టు సినిమా పరిశ్రమ వాళ్లకు నట్లు, బోల్టులు బిగించాల్సిన అవసరం ఉందని ఆయన హెచ్చరించారు.

ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ... " 'కిరిక్ పార్టీ' అనే కన్నడ మూవీతో ఈ రాష్ట్రంలోనే రష్మిక తన సినీ కెరీర్‌ను ప్రారంభించారు. ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌కు హాజరు కావాలని గతేడాది ఆమెను మేము చాలాసార్లు కలిశాం. కానీ, ఆమె మాత్రం అందుకు అంగీకరించలేదు. తాను రాలేనని.. కర్ణాటకు వచ్చేంత సమయం తనకు లేదని చెప్పింది. తన ఇల్లు హైదరాబాద్‌లో ఉందని, కర్ణాటక ఎక్కడో కూడా తనకు తెలియదు అన్నట్టుగా మాట్లాడింది. కన్నడ భాష, సినీ ఇండస్ట్రీ పట్ల ఆమె అగౌరవంగా వ్యవహరిస్తోంది. ఆమెకు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉంది" అని మండి ఎమ్మెల్యే చెప్పుకొచ్చారు.

ఇదిలాఉంటే... రాష్ట్ర రాజధాని బెంగళూరు వేదికగా జరుగుతున్న ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ప్రారంభ కార్యక్రమంలో నటీనటులు పాల్గొనకపోవడంపై ఆ రాష్ట్ర డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. సినిమా వాళ్లు ఒకే తాటిపైకి రావాలని, రాష్ట్రంలో జరిగే కీలక కార్యక్రమాల్లో పాల్గొనాలని అన్నారు. ఒకవేళ వారు రాకపోతే ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ వల్ల ప్రయోజనం ఏంటి? అని మండిపడ్డారు. చలనచిత్ర పరిశ్రమకు కూడా ప్రభుత్వ మద్దతు అవసరమనే విషయం వారు మరిచిపోకూడదని పేర్కొన్నారు. ఇకనైనా నటీనటుల తీరు మారకపోతే వారిని ఏ విధంగా సరి చేయాలో కూడా తనకు బాగా తెలుసని హెచ్చరించారు.

## రోహిత్ శర్మ లావుగా ఉన్నాడన్న కాంగ్రెస్ మహిళా నేత వ్యాఖ్యలకు బీజేపీ కౌంటర్




**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మపై విమర్శలు చేసిన మాజీ స్పోర్ట్స్ జర్నలిస్టు, కాంగ్రెస్ మహిళా నాయకురాలు షామా మహ్మద్ వ్యాఖ్యలపై బీజేపీ తీవ్రంగా స్పందించింది.

రోహిత్ శర్మ చాలా లావుగా ఉన్నాడని, ఆయన బరువు తగ్గాల్సిన అవసరం ఉందని ఆమె వ్యాఖ్యానించారు.


కపిల్ దేవ్, సచిన్, గంగూలీ, ధోనీ, ద్రావిడ్, కోహ్లీలతో పోలిస్తే సాధారణ ఆటగాడని కూడా అన్నారు. రోహిత్ శర్మ ఆకారంపై మాట్లాడిన కాంగ్రెస్ నాయకురాలిపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి.కాంగ్రెస్ పార్టీ 90 ఎన్నికల్లో ఓడిపోయినా రాహుల్ గాంధీ కెప్టెన్సీ వారిని ఆకట్టుకుంటోందని, కానీ రోహిత్ శర్మ కెప్టెన్సీ మాత్రం ఆకట్టుకునేలా లేదా? అని బీజేపీ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారి ఎద్దేవా చేశారు. అయినా రాహుల్ గాంధీ నాయకత్వంలో పని చేసే మీకు కెప్టెన్సీ విలువ ఏం తెలుస్తుందని చురక అంటించారు.

రాహుల్ గాంధీ నాయకత్వంలోనే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ మూడుసార్లు డకౌట్ అయిందని బీజేపీ మరో నేత షెహజాద్ పానావాలా అన్నారు. డకౌట్ అయిన వాళ్లు రోహిత్ శర్మ గురించి మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు.తాను చేసిన వ్యాఖ్యలను షామా మహ్మద్ సమర్థించుకున్నారు. ప్రజాస్వామ్యంలో మాట్లాడే స్వేచ్ఛ తనకు ఉందని, రోహిత్ శర్మ ఫిట్‌నెస్ గురించి తాను సాధారణ ట్వీట్ మాత్రమే చేశానని, అది బాడీ షేమింగ్ కాదని వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. ఒక క్రీడాకారుడు ఫిట్‌గా ఉండాలని తాను ఎప్పుడూ కోరుకుంటానని అన్నారు. రోహిత్ శర్మ బరువు ఉన్నాడు కాబట్టే తాను ట్వీట్ చేశానని పేర్కొన్నారు.

# పుతిన్ కంటే అక్రమ వలసదారుల తోనే ముప్పు ఎక్కువ..

**హైదరాబాద్ పెన్ పవర్:** రష్యా అధ్యక్షుడు పుతిన్ కంటే అక్రమ వలసదారుల తోనే ముప్పు ఎక్కువని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈమేరకు ట్రూత్ సామాజిక మాధ్యమంలో పోస్టు పెట్టారు. "మనం పుతిన్ గురించి ఎక్కువ ఆందోళన చెందాల్సిన పనిలేదు. మనదేశం లోకి ప్రవేశించే రేప్ గ్యాంగ్స్, డ్రగ్ లార్డ్, హంతకులు, మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారిపైనే ఎక్కువగా దృష్టి సారించాలి. అప్పుడే మనకు ఐరోపా లాంటి పరిస్థితి ఉండదు " అని ట్రంప్ వ్యాఖ్యలు చేశారు. ఫిబ్రవరిలో కేవలం 8326 మంది అక్రమ వలసదారులు మాత్రమే దేశ సరిహద్దుల్లో పట్టుబడ్డారని ట్రంప్ పేర్కొన్నారు.జోబైడెన్ అధికారంలో ఉన్న సమయంలో ప్రతినెలా దేశం లోకి మూడు లక్షల మంది అక్రమంగా ప్రవేశించేవారని గుర్తు చేశారు. ఈ గణాంకాలకు సంబంధించి సీబీపీ విడుదల చేసిన నివేదికలను ఉటంకించారు. దాదాపు 95 శాతం వలసలు తగ్గినట్టు వెల్లడించారు. తన పాలనలో ఎవరైనా చట్ట విరుద్ధంగా దేశం లోకి ప్రవేశించాలని ప్రయత్నిస్తే పెద్ద మొత్తంలో జరిమానాలు, తక్షణ బహిష్కరణను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ట్రంప్ ప్రకటనను పలు వార్తా సంస్థలు తప్పు పట్టాయి. ఆయన చూపిన గణాంకాలు ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని దుయ్యబట్టాయి.అమెరికా కస్టమ్స్, బోర్డర్ ప్రొటెక్షన్ విడుదల చేసిన డేటాను ఫాక్స్ న్యూస్ పంచుకుంది. బైడెన్ అధికారంలో ఉన్న చివరి వారంలో దాదాపు 20,086 మంది అక్రమ వలసదారులను గుర్తించినట్టు పేర్కొంది. ట్రంప్ అధికారం లోకి వచ్చిన మొదటివారంలో 7287 మంది పట్టుబడ్డారని వెల్లడించింది. అయితే అధ్యక్షుడు పేర్కొన్నట్టు ఈ సంఖ్యలో గణనీయమైన తగ్గుదల అనటం నిజం కాదని, కేవలం 65 శాతం మాత్రమే తగ్గాయని తెలియజేసింది.

# హైదరాబాద్‌లో బ్యాంకులు, ఏటీఎంల దగ్గర భద్రత పెంచాలి: రాచకొండ సీపీ అలర్ట్






**హైదరాబాద్ పెన్ పవర్:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలోని రావిర్యాల్ గ్రామంలో ఏటీఎం నుంచి దుండగులు డబ్బులు ఎత్తుకెళ్లిన విషయం తెలిసిందే. కట్టర్లు, ఇనుప కడ్డీలతో ఏటీఎంను పగలగొట్టి సుమారు రూ.30 లక్షలు దోచేశారు. ఈ నేపథ్యంలో రాచకొండ పోలీసులు అలర్ట్ అయ్యారు. కమిషనరేట్ పరిధిలోని 489 బ్యాంకులు, ఏటీఎంల వద్ద భద్రతను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. పోలీసులు విచారణలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. పలు బ్యాంకులు, ఏటీఎంల వద్ద సరైన భద్రతా ఏర్పాట్లు లేవని.. సెక్యూరిటీ సిబ్బంది లేదని పోలీసులు గుర్తించారు.

బ్యాంకుల నిర్లక్ష్యాన్ని ఆసరాగా చేసుకుని దొంగలు రెచ్చిపోతున్నట్లు గుర్తించారు. సగానికి పైగా బ్యాంకులు ఇప్పటికీ పాత భద్రతా వ్యవస్థలను ఉపయోగిస్తున్నాయని తేలింది. అలాగే.. ఏటీఎం లేదా బ్యాంకులో ఏదైనా సంఘటన జరిగితే స్థానిక పోలీస్ స్టేషన్‌ను అప్రమత్తం చేసే వ్యవస్థలు ఉండాలని ఆర్‌బీఐ స్పష్టంగా పేర్కొంది. కానీ చాలా బ్యాంకులు, ఏటీఎంల వద్ద అలాంటి వ్యవస్థ లేకపోవడంతో దొంగల పని సులభతరం అవుతున్నట్లు గుర్తించారు. ఈ సందర్భంగా రాచకొండ సీపీ సుధీర్ బాబు కమిషనరేట్ పరిధిలోని బ్యాంకు ప్రతినిధులకు కీలక సూచనలు చేశారు.

చాలా బ్యాంకుల్లో నాణ్యత లేని భవనాలు, బలహీనమైన భద్రతా ఏర్పాట్లు, ఓల్ట్ లాకింగ్ వ్యవస్థ, అప్రమత్తత లేకపోవడం లేదా సెక్యూరిటీ గార్డులను నియమించకపోవడం, పాత అలారం వ్యవస్థ, సీసీ కెమెరాలు లేకపోవడం, డేటా ఫుటేజ్ ఒకే బ్యాకప్ వంటి లోపాలు ఉన్నట్లు గుర్తించామన్నారు. భద్రతా మౌలిక సదుపాయాలకు సంబంధించి ఎప్పటికప్పుడు కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అవలంబించాలని సూచించారు. అలాగే.. బ్యాంకులు, ఏటీఎంల్లో చోరీలను నివారించడానికి కొత్త భద్రతా పరికరాలను ఏర్పాటు చేయాలని బ్యాంకు ప్రతినిధులకు సూచించారు సీపీ సుధీర్ బాబు.

# రేవంత్ పాలనా తీరును నిరసిస్తూ.. వికలాంగుల నిరసన

**నల్గొండ: పెన్ పవర్:** పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించేందుకు ముందుకు రాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనా తీరును నిరసిస్తూ నల్గొండ జిల్లా మునుగోడులో భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ ఆధ్వర్యంలో ముక్కు నేలకు రాసి వికలాంగుల వినూత్న నిరసన పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించేంతవరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై తమ పోరాటం కొనసాగుతుందని రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ వెల్లడి తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగనున్న పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించేంతవరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై తమ పోరాటాన్ని కొనసాగిస్తామని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అన్నారు ఆదివారం మునుగోడు లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద వికలాంగులకు పంచాయతీ ఎన్నికల్లో రాజకీయ రిజర్వేషన్ కల్పించేందుకు ముందుకు రాకుండా వికలాంగుల సమాజాన్ని చిన్నచూపు చూస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనా తీరును నిరసిస్తూ సంఘం నేతలతో కలిసి ముక్కు నేలకు రాసి వినూత్న నిరసన తెలిపిన భారత వికలాంగుల హక్కులపరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ 78 ఏండ్ల స్వతంత్ర భారతదేశ చరిత్రలో సకలాంగుల పాలకుల చేత వంచించబడి అభివృద్ధికి నోచుకోని అట్టడుగున ఉన్న ఏకైక సామాజిక వర్గం వికలాంగుల సామాజిక వర్గమని సకలంగుల రాజకీయ నాయకులు వికలాంగులను కేవలం ఎన్నికల్లో ఓటు బ్యాంకు రాజకీయాల కోసం వాడుకుంటూ అడుగడుగున వికలాంగుల సంక్షేమాన్ని విస్మరిస్తూ వికలాంగుల సమస్యలపై చట్టసభల్లో మాట్లాడకపోవడంతో సకలాంగుల పాలకుల పాలనలో తమకు సంక్షేమం జరగదని గుర్తించే పంచాయతి నుంచి పార్లమెంట్ వరకు వికలాంగుల జనాభా దామాషా ప్రకారం రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని దేశంలో రాష్ట్రంలో ఉన్న రాజకీయ పార్టీలపై రాజీలేని పోరాటాలను కొనసాగించేందుకు సిద్ధమవుతున్నామని ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ వికలాంగులకు పంచాయతీ ఎన్నికల్లో రాజకీయ రిజర్వేషన్ కల్పిస్తామని ఎఐఅఅ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచి నేటికీ హామీని నెరవేర్చేందుకు ముందుకు రాకుండా తెలంగాణ పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించకుండానే ఎన్నికలకు వెళ్లేందుకు కుట్రలు చేస్తున్న నేపథ్యంలో ఈరోజు ముక్కు నేలకు రాసి మునుగోడులో తమ సంఘం నిరసన తెలిపిందని ఈ నిరసనను చూసి అయినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే పంచాయతీ ఎన్నికలు వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించేందుకు ముందుకు రావాలని లేకుంటే పంచాయతీ ఎన్నికల్లో రాజకీయ రిజర్వేషన్ సాధనకై రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై పెద్ద ఎత్తున తమ పోరాటాలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు సంఘం మునుకోడు మండల అధ్యక్షులు తలారి సహదేవుడు అధ్యక్షతన జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు చిన్నపాక మత్స్యగిరి రాష్ట్ర మహిళా నాయకురాలు గుడిపల్లి సుమతి మునుగోడు మండలం ఉపాధ్యక్షులు ఒంటెపాక ముత్తయ్య సంగం చందూరు మండల అధ్యక్షులు ఆకారపు వెంకన్న రేణుక అలివేలు మంగమ్మ సైదమ్మ తదితరులు పాల్గొన్నారు

## ఫోర్జరీ సంతకంతో రూ. 40 కోట్ల కాంట్రాక్ట్.. జీహెచ్ఎంసీ ప్రజావాణిలో కంప్లైంట్




**హైదరాబాద్ పెన్ పవర్:** జీహెచ్ఎంసీ వ్యాప్తంగా ప్రజావాణికి 193 ఫిర్యాదులు అందాయి. సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబరితి, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి . ఎక్కువగా టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ విభాగాలకు ఫిర్యాదులు వచ్చాయి. ఫోర్జరీ లైసెన్సులతో కన్ స్ట్రక్షన్ అనే సంస్థ జీహెచ్ఎంసీలో30 కోట్ల నుంచి 40 కోట్ల పనులు దక్కించుకుందని ఫిర్యాదు చేశారు కాంట్రాక్టర్స్ అసోసియేషన్ సభ్యులు. ఈ సంస్థకు పలువురు జీహెచ్ఎంసీ అధికారులు సహకరించారని కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. విచారణ చేసి చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చారు. ప్రజావాణి ఫిర్యాదులకు ప్రాధాన్యతనిచ్చి సమస్యలను పరిష్కరించాలని కమిషనర్ ఇలంబరితి అధికారులను ఆదేశించారు. ప్రజాసమస్యలపై ప్రతి సోమవారం జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీసులో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. గత సోమవారం( ఫిబ్రవరి 24న) ప్రజావాణికి 194 ఫిర్యాదులు వచ్చాయి.

## అశ్వాపురం లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యటన..

**దుమ్ముగూడెం ఆనకట్ట, సీతారామ ప్రాజెక్ట్ పంప్ హౌస్ పరిశీలన...**

**భద్రాద్రి కొత్తగూడెం పెన్ పవర్:** అశ్వాపురం మండలం లో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యటించారు.. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న సీతారామ ప్రాజెక్ట్ వద్ద దుమ్ముగూడెం ఆనకట్ట ను ఆయన సందర్శించారు..అక్కడి నుండి బి.జీ కొత్తూరు వద్ద సీతారామ ప్రాజెక్ట్ పంప్ హౌస్ వద్దకు చేరుకుని అక్కడ జరుగుతున్న పనులను పర్యవేక్షించారు.. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ బి.జి కొత్తూరు పుంపు హౌస్ , పూసుగూడెం పంప్ హౌస్ మరియు కమలాపురం పంప్ హౌస్ నుండి ముందుగా గోదావరి జలాలను సాగర్ ఆయకట్టు రేపటి వరకు తరలించే విధముగా మోటర్ల ను వదిలామని ఆ తరవాత వైరా రిజర్వాయర్ కి పంపిస్తామని జూన్, జులై వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా లోని అన్ని చెరువులకు ఈ నీరును తరలించి సాగునీటి కి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని పనులు పూర్తి చేస్తామని, పనులు పై ఇంజినీరింగ్ అధికారులతో కలసి మాట్లాడమని.. రాబోయే నాలుగేళ్లలో ఈ సీతారామ ప్రాజెక్ట్ పూర్తి స్థాయిలో నిర్మాణం జరుగుతుందని ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయటం నా చిరకాల కోరిక అని అన్నారు.. ఈ కార్యక్రమంలో తుమ్మల తో పాటు స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు , అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మరియు ఇరిగేషన్ శాఖ అధికారులు పాల్గొన్నారు..

## కొత్త మెడికల్ కాలేజీలపై మంత్రి దామోదర రాజనర్సింహ సమీక్ష



హైదరాబాద్ పెన్ పవర్: రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన మెడికల్ కాలేజీలు, వాటి అనుబంధ టీచింగ్ హాస్పిటళ్ల నిర్మాణ పనులపై ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సమీక్ష నిర్వహించారు. ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ఆఫీస్లో జరిగిన ఈ సమావేశంలో ఆర్ అండ్ బీ, ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. నిర్మాణ పనులను వీలైనంత వేగంగా పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. మెడికల్ విద్యార్థులకు, పేషెంట్లకు ఇబ్బంది కలిగించకూడదని సూచించారు. పనులను విభజించుకోవాలని, వర్షాకాలం వచ్చే లోపల ముఖ్యమైన పనులన్నీ పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జగిత్యాల ఎమ్మెల్యే, డాక్టర్ సంజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ వినికిడి దినోత్సవంలో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ



హైదరాబాద్ పెన్ పవర్:శబ్ద సౌందర్యం అందరికీ దక్కదు, మానవతా దృక్పథంతో ప్రజలకు సేవ చేయాలి మంత్రి కొండా సురేఖ అన్నారు. వినికిడి లోపం నివారణపై ప్రజల్లో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని మంత్రి కొండా సురేఖ అన్నారు. హైదరాబాద్ మా ఈఎన్టీ హాస్పిటల్ లో ప్రపంచ వినికిడి దినోత్సవం పురస్కరించుకుని నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు .ఏ వ్యాధికైన ముందస్తు వైద్య పరీక్షలు చేయించుకోవాలనీ ప్రభుత్వ,ప్రైవేటు రంగాలకు సంబంధించిన వారితో పాటు స్వచ్ఛంద సంస్థలు సహకారం తీసుకుని అవగాహన కల్పించాలని ఆమె తెలిపారు .మా ఈ.ఎన్.టి హాస్పిటల్ లో 700 పైగా కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్ర చికిత్సలు విజయవంతంగా పూర్తి ఎండి డాక్టర్ కె.ఆర్.మేఘనాథ్ తెలిపారు .

# కార్మిక వర్గాన్ని కంటికి రెప్పలా కాపాడుకుంటాం



హైదరాబాద్ పెన్ పవర్:సింగరేణి కార్మిక వర్గాన్ని కంటికి రెప్పలె కాపాడుకుంటాం,, వారి సమస్యల పరిష్కారం కోసం ఎక్కడి దాకైనా వెళ్లడానికి ఐ ఎన్ టి యు సి పక్షాన మేము సిద్ధంగా ఉన్నామని ఐ ఎన్ టి యు సి ఆర్జి టు వైస్ ప్రెసిడెంట్ బాదావత్ శంకర్ నాయక్, కేంద్ర ప్రధాన కార్యదర్శి అక్రమ్ స్పష్టం చేశారు. ఈ మేరకు సోమవారం ఓసిపి త్రీ లో అపరిష్కృతంగా ఉన్న పలు సమస్యలపై మేనేజర్ భరత్ కుమార్ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సింగరేణిలోని సింహభాగం ఉత్పత్తిని అందిస్తున్న ఓసిపి త్రీ కార్మికులు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఓసిపి లోని సమస్యలను పరిష్కరించడం ద్వారా ఉత్పత్తి సైతం పెరుగుతుందని ఆయన అధికారులకు సూచించారు. ముఖ్యంగా డంపర్ల యొక్క సస్పెన్షన్లు పూర్తిగా చెడిపోయినందున కార్మికులకు తీవ్రమైన నడుము నొప్పులు వస్తున్నాయన్నారు. దీంతో కార్మికులు రెగ్యులర్గా డ్యూటీలు సైతం చేయలేకపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపోతే హాల్ రోడ్ల పరిస్థితి కూడా కొంత ఇబ్బందిగా మారిందన్నారు. దుమ్ము, ధూళి నివారణకై సరిపడ ట్యాంకర్లను , గ్రేడర్లను అందుబాటులో ఉంచాలన్నారు. ప్రతి మిషనరీ కి సంబంధించి క్యాబిన్లకు ఉన్నటువంటి విండోస్ ను, బీడింగ్లను ఏర్పాటుచేసి ఏసీలు పనిచేసేలా చూడాలన్నారు .ఇకపోతే 60 పార్కింగ్ యార్డులో రెస్ట్ సెల్టర్ ను ఏర్పాటు చేయడంతో పాటు డస్ట్ క్లీనర్ యంత్రాన్ని సైతం ఏర్పాటు చేయాలన్నారు. డ్రిల్ ఆపరేటర్లకు సంబంధించి డ్రిల్లులకు అన్ని విధాల మరమ్మత్తులు చేపించడంతోపాటు వారికి ట్రాన్స్పోర్ట్ వెహికల్స్ కొరత లేకుండా చూడగలరాన్నారు. షేస్ టు కు సంబంధించి సరిపడా మ్యాన్ పవర్ ను కేటాయించాలన్నారు. అన్ని డంపర్లకు షెడ్యూల్ ప్రకారం వాటర్ సర్వీసింగ్ చేపించాలన్నారు.అదేవిధంగా ఓసిపి లోని జనరల్ మజ్దూర్లను ఒక పనికి కేటాయించిన తర్వాత మరొక పనికి కేటాయించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఫేస్ టు లో కన్వేయర్ ఆపరేటర్లుగా యాక్టింగ్ చేస్తున్న వారిని ప్రమోషన్స్ ఇచ్చేలా తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. టెక్నీషియన్లకు సరిపడా టూల్సును అందించాలన్నారు. వేసవికాలం సమీపిస్తున్నందున ట్రిప్పెన్లకు సరిపడ రెస్ట్ సెల్టర్లను ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా రెస్ట్ హాల్లో దుమ్ము ధూళి, కోతుల బెడద ఉన్నందున పాడైపోయిన విండోస్ ను తొలగించి కొత్త కిటికీలను ఏర్పాటు చేయాలన్నారు. సమస్యలు విన్న ఓసిపి 3 గని మేనేజర్ భరత్ కుమార్ మాట్లాడుతూ సత్వరమే సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది. అంతకుముందు ఓసిపి త్రీ కి చేరుకున్న వైస్ ప్రెసిడెంట్ శంకర్ నాయక్, కేంద్ర ప్రధాన కార్యదర్శి అక్రమ్ వెంట సమస్యల పరిష్కారం కోసం వినతి పత్రం సమర్పించుటకై కార్మికులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ, కదం తొక్కారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి జాయింట్ సెంటర్ సెక్రటరీ దశరథం గౌడ్, కేంద్ర నాయకులు సాలిగామ మల్లేష్ తో పాటు ఇతర కేంద్ర, డివిజన్ నాయకులు సంపత్ రెడ్డి, రవీందర్,భీముని సత్యనారాయణ,కొక్కిరాల శ్రీనివాస్,ఆకుల రాజయ్య, తోకల సమ్మయ్య, ఇట్ల శ్రీనివాస్, వేల్పుల తిరుపతి రెడ్డి,గుర్రం రవి,మల్లికార్జున్, పెగడపల్లి శ్రీను, గాజుల రామచందర్, పోచంపల్లి మధు ,చేరాలు, జనార్ధన్ రెడ్డి తో పాటు తదితర కార్మికులు ఉన్నారు.

# సైంధవుడిలా అడ్డుపడుతున్న కిషన్ రెడ్డి

**కవిత పింక్ బుక్ లో బీఆర్ఎస్ నేతల స్కాంల గురించి రాయాలి**

**టీపీసీసీ ఛీఫ్ మహేష్ కుమార్ గౌడ్**

హైదరాబాద్ పెన్ పవర్:టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సోమవారం మీడియాతో మాట్లాడారు. , ఎన్నికల వరకే రాజకీయాలు.. ఎన్నికల తర్వాత రాష్ట్ర అభివృద్ధి ముఖ్యం. అడుగడుగునా బీజేపీ కేంద్ర మంత్రులు తెలంగాణ అభివృద్ధిని అడ్డుకుంటున్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సైంధవుడిలా రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటున్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలంగాణపై నిత్యం విషం చిమ్ముతున్నారు. బిజేపి బిఆర్ఎస్ లోపాయికారీ ఒప్పందం లో భాగంగానే కిషన్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధికి మోకాలడ్డుతున్నారు. బీజేపీ 8 మంది ఎంపీలు తెలంగాణ అభివృద్ధి కోసం ఏనాడైనా ప్రధాని మోదీని కలిసి చర్చించారా అని ప్రశ్నించారు. 8 మంది బీజేపీ ఎంపీలు గెలిస్తే కేంద్రంను ఒప్పించి నిధులు ఎందుకు తీసుకురావడం లేదు. కేంద్రం సహకరిస్తే తెలంగాణ అభివృద్ధి ముందుకు సాగుతుంది. కేంద్రం వైఖరితో మెట్రో పనులు నత్తనడకన సాగుతున్నాయి. మూసి ప్రక్షాళనకు కేంద్రం ఎందుకు సహకరించడం లేదు. వరంగల్ మామునూరు ఎయిర్ పోర్ట్ గురించి కూడా రాజకీయాలు చేయడం సిగ్గు చేటు. ఆదిలాబాద్, భద్రాచలం, నిజామాబాద్ ఎయిర్ పోర్ట్ లు పెండింగ్ లోనే ఉన్నాయి. కిషన్ రెడ్డి ని సూటిగా అడుగుతున్నా.. తెలంగాణ అభివృద్ధి గురించి ఎందుకు పట్టించుకోవడం లేదు. వరంగల్ మామునూరు విమానాశ్రయానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం సహకరించలేదని బీజేపీ కేంద్ర మంత్రులే చెబుతున్నారు. ఇప్పుడు కాంగ్రెస్ అన్ని విధాలా కేంద్రానికి సహకరిస్తున్నా రాజకీయాలు చేస్తున్నారు. తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి ఆశిస్తున్న రఘునందన్ రావు పాచికలు పార్టీలో పారకపోవడంతో దిక్కుతోచని స్థితిలో తెలంగాణలో పాలన పడకేసిందంటూ కాంగ్రెస్పై నిరాధర ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. బీసీ బిడ్డ బండి సంజయ్ను పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తొలగించి, అగ్రవర్ణాల వారికి ఇచ్చినప్పుడు రఘునందన్ రావు ఎందుకు మౌనం దాల్చారు..? కవిత పింక్ బుక్ అంటున్నారు..మొదట అందులో వారి పార్టీ నేతల స్కాంల గురించి రాయాలి మహిళలను స్వయం ఉపాధిలో ప్రభుత్వం బలోపేతం చేస్తున్నందుకు కవిత ఉద్యమబాట పట్టారా..? ×ముస్లిం, క్రిస్టియన్ మైనార్టీ వర్గాల మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేస్తున్నా కవితకు కనిపించడం లేదా..? మహిళలు ఒకరి మీద ఆధార పడకుండా స్వయం ఉపాధితో సొంత కాళ్ల బీద నిలబడేలా వారికి పెట్రోల్ బంకులు కేటాయించినందుకు కవిత ఉద్యమిస్తున్నారా..? పాఠశాలల, హాస్టళ్లలోని పిల్లల యూనిఫాంలను కుట్టే వ్యాపారాన్ని మహిళలకు కట్టబెడుతున్నందుకు కవిత ఉద్యమిస్తున్నారా..? ఆడబిడ్డల పేరు మీద 4.50 లక్షల పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తుందనందుకు కవిత ఉద్యమిస్తున్నారా..? ఇందిరమ్మ మహిళా క్యాంటీన్లతో మహిళలకు స్వయం ఉపాధి కల్పించినందుకు కవిత ఉద్యమిస్తున్నారా అని ప్రశ్నించారు.